క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల తనిఖీ



పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

వరికుంటపాడు: మండల కేంద్రం వరికుంటపాడులోని పోలింగ్ కేంద్రాలను గురువారం తహసీల్దార్ అరుణాదేవి, ఎంపీడీఓ వెంకటకృష్ణకుమారి, ఎస్సై తిరుపతయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామని, అక్కడ కల్పించాల్సిన వసతులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారి వెంట వీఆర్వో శేషారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

వరికుంటపాడు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నియమించిన సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని ఏఈఆర్ఓ అరుణాదేవి, ఎంసీసీ నోడల్ అధికారి తోట వెంకటకృష్ణకుమారి తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సెక్టోరల్ అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు మండలంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి త్వరితగతిన లేఅవుట్లు తయారు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పూర్తి బాధ్యత సెక్టోరల్ అధికారులదేనని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని సూచించారు.

నేడు శకునాలపల్లెలో ఆరోగ్య సురక్ష

ఉదయగిరి: మండలంలోని శకునాలపల్లి గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యనిపుణులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. సచివాలయ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: మర్రిపాడు మండలం ఏపిలగుంట గ్రామంలో టీడీపీకి చెందిన 50 కుటుంబాలు గురువారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాయుడు హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు



ఉదయగిరి: జగనన్న పాలనలోనే అన్ని వర్గాలకు మేలు చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గానుగపంట ఓబుల్‌రెడ్డి, మహిళా నాయకురాలు ఎం.వెంకటమ్మ, సీనియర్ నాయకుడు జి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు గురువారం మండలంలోని కొండాయపాళెం పంచాయతీ వీరారెడ్డిపల్లి, గంగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎల్.వెంకటేశ్వర్లు, పి.మస్తాన్, టి.రాజా, ఎం.గంగిరెడ్డి, టి.పెదనాగయ్య, చిన్న బాలిరెడ్డి, బాల ఓబుల్‌రెడ్డి, నాయబ్, తేజ, శివమణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



మర్రిపాడు: సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేతలు కోరారు. గురువారం మండలంలోని డీసీపల్లి, ఖాన్‌సాయిపేట, కోనసముద్రం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఎస్.మోహన్‌రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, నాయకులు అంబటి కృష్ణారెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులు, ఒ.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం

- నాలుగు దశాబ్దాల్లో టీడీపీ గెలించింది 2 సార్లే
- ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ ప్రలోభాల ఎర
- స్థిరంగా అసలైన వైఎస్సార్‌సీపీ నేతలు

13 ఏళ్లలో వైఎస్సార్‌సీపీ 3 సార్లు గెలుపు



ఆత్మకూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి (ఫైల్)

ఆత్మకూరు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరులో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సంక్షేమ పాలన, పారదర్శకంగా పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ గెలుపు ధీమాతో ఉంది. స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్, విజయీభవ యాత్ర తదితర కార్యక్రమాలతో ఏడాదిన్నరకు పైగా నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలతో మమేకమయ్యారు. రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.

గత 13 ఏళ్లలో..

వైఎస్సార్‌సీపీ ఏర్పడినప్పటి నుంచి(గత 13 ఏళ్లలో) ఆత్మకూరు నియోజకవర్గంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు మూడుమార్లు ఘన విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో మేకపాటి గౌతమ్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. గౌతమ్‌రెడ్డి ఆకస్మిక మరణంతో 2022లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి 80 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.

నాలుగు దశాబ్దాల్లో..

ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ లేదన్న విషయం ఇప్పటికే జరిగిన పలు ఎన్నికల్లో స్పష్టమైంది. 1983లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం వెంకటరెడ్డి గెలుపొందారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలు(1985), సాధారణ ఎన్నికల్లో (1989) ఆ పార్టీ ఓటమి పాలైంది. మళ్లీ 1994లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మాత్రమే టీడీపీ రెండోసారి గెలిచింది. అప్పటి నుంచి ఇప్పటి (2024) వరకు టీడీపీ గెలిచిన దాఖలాలు లేవు.

తప్పని పరిస్థితుల్లోట ధోరణిలో

ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా.. టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఊగిసలాట ధోరణిలో పోటీ చేయాలా.. వద్దా.. అనే సంశయాన్ని పలుమార్లు తన అంతరంగికుల వద్ద వ్యక్తం చేసి ఇక తప్పదన్నట్లు పోటీలో నిలిచారని తెలుస్తోంది.

ఎప్పటికాజెండా

2015లో ఆనం రామనారాయణరెడ్డి టీడీపీలో చేరి ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. అప్పట్లో జన్మభూమి కమిటీల్లో పలువురిని తొలగించి తన సొంత వ్యక్తులను ఏర్పాటు చేసుకోవడంతో ఆ పార్టీలోనూ అసమ్మతి రగిలింది. అనంతరం టీడీపీలో తనకు అవమానం జరిగిందని వైఎస్సార్‌సీపీలో చేరిన ఆయనకు పార్టీ సగౌరవంగా ఆహ్వానం పలకడంతోపాటు వెంకటగిరి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపించింది. కేవలం మంత్రి పదవి ఇవ్వలేదన్న సాకుతో వైఎస్సార్‌సీపీకి వెన్నుపోటు పొడిచిన సంగతి తెలిసిందే. ఎప్పటికాజెండా మారుస్తున్న ఆనం రానున్న ఎన్నికల్లో ఓటమిని ఎదుర్కొంటారని, ఆత్మకూరులో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

టీడీపీ ప్రలోభాల ఎర

ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రలోభాలకు తెరలేపారు. వైఎస్సార్‌సీపీ గ్రామ, మండల స్థాయి నాయకులను అనేక విధాలుగా ప్రలోభపెట్టడంతోపాటు ఓ స్థితిలో బెదిరింపు ధోరణిలోనూ వ్యవహరించినట్లు సమాచారం. అయినప్పటికీ ప్రజలు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలుస్తుండడంతో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని పలురువు పేర్కొంటున్నారు.

వైఎస్సార్‌సీపీకి ఆర్యవైశ్యుల మద్దతు



మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్యుల సంఘం నేతలు

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలంలోని ఆర్యవైశ్యులు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలుస్తున్నారు. వింజమూరులోని మాజీ సర్పంచ్ కొండా వెంకటేశ్వర్లు నివాసంలో గురువారం మండల స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రలోభాలకు లొంగం.. పార్టీని వీడం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మర్రిపాడు: ప్రతిపక్ష పార్టీలు నీచ రాజకీయాలతో ప్రలోభాలకు గురిచేసేందుకు చూస్తున్నారని, అలాంటి ప్రలోభాలకు తాము లొంగే రకం కాదని జెడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఉన్న మేకపాటి నివాసంలో ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డికి మేకపాటి కుటుంబం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని, ఐదేళ్లు ఒక పార్టీలో ఉండి అందరితో స్నేహంగా ఉన్న ఆయనరు నమ్మక ద్రోహం చేసి బురదలో దిగారని, ఆ బురదను మాకు మాత్రం అంటించవద్దన్నారు. సమావేశంలో కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, నాయకుడు బొద్దు గిరినాయుడు, సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలేపాటి సతీష్‌నాయుడు, నాయకులు శ్రీనివాసులునాయుడు, హజరత్‌నాయుడు, ప్రసాద్, రమేష్‌నాయుడు, కృపాకర్‌నాయుడు, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



ఉదయగిరి: స్థానిక అరుంధతీయపాళెం సెంటర్‌లో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా, మైనార్టీ నాయకుడు సయ్యద్ మహబూబ్‌బాషా తదితరులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బి.బాలగురవయ్య, బి.కిరణ్‌కుమార్, ఎస్.హజరత్తయ్య, బి.చిన్నా, ఆర్.కృష్ణప్రసాద్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

రావణసేవలో సంగమేశ్వరుడు



రావణ వాహనంపై విహరిస్తున్న స్వామి, అమ్మవారు

సంగం: స్థానిక కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారికి రావణసేవ నిర్వహించారు. అర్చకులు స్వామి, అమ్మవార్లను రావణ వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం వైభవంగా సాగింది. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ పెరుమాళ్ల రవీంద్రబాబు, ప్రధానార్చకుడు గోపాలకృష్ణమూర్తి, అర్చకులు రఘుస్వామి, నాగేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



సోమశిల: ప్రజలు సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. గురువారం అనంతసాగరం మండలం రేవూరు గ్రామంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పీసీ నాగిరెడ్డి, నాగార్జునరెడ్డి, సర్పంచ్ ఎ.బుజ్జమ్మ, సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఎంపీపీ పాణ్యం శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ అక్కులరెడ్డి అంకిరెడ్డి, నాయకులు రవికుమార్, పి.శ్రీనివాసులు, బట్రెడ్డి నాగేంద్ర పాల్గొన్నారు.

నిజాయతీకి పట్టంకట్టండి



వంగల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సంగం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనను చూసిన ప్రజలు వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి నిజాయతీకి పట్టంకట్టాలని ఆ పార్టీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి కోరారు. సంగం మండలంలోని వంగల్లు గ్రామంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నెల్లూరు ఎంపీగా వి. విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, సంగం సొసైటీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం



చేజర్ల: మండలంలోని పులనీళ్లపల్లి, పాతపాడు ఎస్సీ కాలనీల్లో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, తూర్పుపల్లి ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసులు, వసంత, నర్సయ్య, నర్సింహులు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి గుడ్ బై



విజయసాయిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

కావలి: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాయి మస్తానయ్య గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయనతోపాటు అల్లూరు మండలం బట్రకాగొల్లు గ్రామానికి చెందిన రాయి సురేష్, గటాల సుధాకర్, కప్పల వెంకటకృష్ణయ్య, గుమ్మడి మోహన్, గుమ్మడి మస్తానయ్య, గుమ్మడి వెంకయ్య, కోవూరు ప్రవీణ్, గుమ్మడి హరీష్, షేక్ రసూల్, మంచు నారాయణ, కోలగట్ల శ్రీనివాసులు, పెదమల పుల్లయ్య తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. నెల్లూరులోని విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారందరికీ ఆ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

టీడీపీ కార్యకర్తల చేరిక

అల్లూరు మండలం బీరంగుంట గ్రామానికి చెందిన 10 మంది టీడీపీ కార్యకర్తలు గురువారం నెల్లూరులో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి విజయసాయిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన పాంకం బాలమురళి, సుధాకర్, సుబ్బరామయ్య, శివయ్య, మురళి, శీనయ్య, శేషాద్రి, విజయ, లోకేశ్, అశోక్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన రాయి మస్తానయ్య

కావలి పాతూరులో..



కావలి పాతూరులో..

కావలి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు సంగపు మాలకొండయ్య, దేవరపల్లి శ్రీనివాసులు, తంగ రామకృష్ణ గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. కావలి పాతూరులో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేలా కృషి చేస్తామని తెలిపారు.

మద్యం రహిత ఎన్నికలే లక్ష్యం



సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న సెబ్ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్

కలిగిరి: ఎన్నికల్లో మద్యం ప్రభావం లేకుండా చూడడమే లక్ష్యంగా సెబ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని సెబ్ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్ తెలిపారు. కలిగిరిలోని సెబ్ పోలీస్‌స్టేషన్‌లో కలిగిరి, ఆత్మకూరు, ఉదయగిరి సెబ్ స్టేషన్ల పరిధిలోని సిబ్బందితో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం అక్రమ రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద సిబ్బందిని ఉంచుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు మద్యం పంపిణీ చేయకుండా, రాజకీయ నాయకుల వద్ద అక్రమ మద్యం నిల్వలు లేకుండా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతులు కాకుండా చూస్తామన్నారు. అనధికారిక మద్యం, ఇతర రాష్ట్రాల మద్యం నిల్వలు ఉంచిన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గ్రామాల్లో మద్యం నిల్వలు ఉంటే సెబ్ అధికారులు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.ప్రభాకర్‌రావు, కలిగిరి, ఆత్మకూరు, ఉదయగిరి సీఐలు వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్, రమణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన నేతలు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలోని పాతూరులో జనసేనకు చెందిన ముఖ్య నాయకులు గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో జనసేన ముఖ్య నాయకులు మధుసూదన్, పూర్ణ వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అదే ప్రాంతానికి చెందిన టీడీపీ నాయకుడు గొల్ల రామ్మూర్తి కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ చేరిన వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిని, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకుంటే కావలి రూపురేఖలే మారిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జనిగర్ల మహేంద్రయాదవ్, పానుగోటి అనురాధ, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



కావలి: ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ఉదయగిరి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కావలి: పట్టణంలోని వైకుంఠపురం ప్రాంతంలో ఉన్న మదీనా మసీదులో గురువారం రంజాన్ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

వేడుకగా..

ఉదయగిరి: మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయగిరి ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు మేకపాటి అభినవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: రంజాన్ పండగను గురువారం ఆత్మకూరు పట్టణంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలుత సత్రం సెంటర్ నుంచి పట్టణంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ముస్లింలు ర్యాలీగా ప్రార్థనా స్థలానికి చేరుకుని ప్రార్థనలు చేశారు. అనంతరం వారు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ జీ ప్రణీత్, ఐవీ రమణారెడ్డి, నోటి వినయ్ పాల్గొన్నారు.



ఆత్మకూరులో రంజాన్ ప్రార్థనలకు ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు